గుట్టలో లక్ష్మీనరసింహస్వామికి తిరువీధి సేవ

స్వామి, అమ్మవార్ల నిత్య కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, జూన్ 11 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామికి తిరువీధి సేవ అత్యంత వైభవంగా సాగింది. మంగళవారం సాయంత్రం స్వామి, అమ్మవార్లను దివ్య మనోహరంగా అలంకరించారు. స్వామివారిని గరుడ వాహనంపై, అమ్మవారిని తిరుచ్చీ వాహనంపై వేంచేపు చేసి తిరు మాఢవీధుల్లో ఊరేగించారు. తెల్లవారుజామునే ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపారు. తిరువారాధన జరిపి ఉదయం ఆరగింపు చేపట్టారు. ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం జరిపారు. నిజరూప దర్శనంలో నారసింహుడు భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారికి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టి భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శన భాగ్యం కల్పించారు. ప్రధానాలయ ముఖమండపంలో శ్రీవారికి ఉదయం నుంచి సాయంత్రం వరకు పలు దఫాలుగా సువర్ణ పుష్పార్చనలు జరిపించారు. స్వామివారికి కల్యాణోత్సవ సేవ అత్యంత వైభవంగా సాగింది. ప్రధానాలయ వెలుపలి ప్రాకార మండపంలో సుదర్శన నారసింహ హోమం జరిపిన అర్చకులు ఉత్సవ మూర్తులను దివ్య మనోహరంగా అలంకరించి గజవాహనంపై వేంచేపు చేసి కల్యాణోత్సవ సేవ జరిపారు. సాయంత్రం స్వామివారికి దర్బార్ సేవ నిర్వహించారు. రాత్రివేళ స్వామివారికి తిరువారాధన చేపట్టి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయ స్వామికి సహస్రనామార్చన జరిపారు. రాత్రి ప్రధానాలయ ముఖ మండపంలో ప్రతిష్ఠామూర్తులకు తిరువారాధన, సహస్రనామార్చన జరిగాయి. పాతగుట్ట స్వామివారికి నిత్యారాధనలు నిర్వహించారు. క్షేత్రపాలకుడైన ఆంజనేయ స్వామికి ఆకుపూజ జరిగింది. ప్రధానాలయంతోపాటు విష్ణు పుష్కరిణి చెంత గల ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. సుమారు -- వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. అన్ని విభాగాలు కలిపి ఆలయ ఖజానాకు రూ.--- ఆదాయం సమకూరిందని ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి, ఈఓ భాస్కర్‌రావు తెలిపారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

• ఆలేరు మున్సిపల్ చైర్మన్ శంకరయ్య

సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ శంకరయ్య

ఆలేరు రూరల్, జూన్11 : మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయమని ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని 12వ వార్డులో మున్సిపల్ జనరల్ ఫండ్ నుంచి మంజూరైన నిధులతో చేపట్టిన సీసీ రోడ్లు, అండర్‌డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి వెంకటేశ్, బీఆర్‌ఎస్ నాయకులు శివమల్లు, జూకంటి ఉప్పలయ్య, రాజు, కృష్ణ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ఆత్మకూరు(ఎం) : ఆర్థిక సాయం అందజేస్తున్న గ్రామస్తులు

ఆత్మకూరు(ఎం), జూన్11 : మండలంలోని మోరిపిరాలలో నెల రోజుల క్రితం నిరుపేద కుటుంబానికి చెందిన ముప్పిడి మధు మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి గ్రామస్తులతో పాటు యువకుల సహకారంతో జమ చేసిన రూ.42 వేలను మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పంజాల స్వామిగౌడ్, గౌడ యూత్ అధ్యక్షుడు ముద్దసాని శ్రీనివాస్‌గౌడ్, అంజయ్య, మహేశ్, రాజ్‌కుమార్, సాయి, అఖిల్, అనిల్ పాల్గొన్నారు.

ఆలేరు రూరల్ : మండలంలోని కొలనుపాకలో గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు దాత భీమగొని సంతోష్‌గౌడ్ అందజేసిన నిత్యావసర సరుకులను ఎంపీడీఓ సత్యానందప్రసాద్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, నాయకులు చిరబోయిన జగతయ్య, గాదె సోమిరెడ్డి, భీమగొని సారయ్య పాల్గొన్నారు.

బీబీనగర్ : మండల కేంద్రంలోని రంగాపురానికి చెందిన కావలి నర్సింహ కుమారుడు కావలి ప్రవీణ్ కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. చికిత్స కోసం డయాలసిస్ చేయాల్సిన పరిస్థితి నెలకొంది. దాంతో పింగళన్న సేవాదళ్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రవీణ్ కుటుంబ సభ్యులను పరామర్శించి వైద్య ఖర్చుల కోసం రూ.20 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో పింగళన్న సేవాదళ్ గౌరవాధ్యక్షుడు కాసుల రఘునందన్‌గౌడ్, అధ్యక్షుడు మోయిన్, ప్రధాన కార్యదర్శి ఎలుగల నరేందర్, సభ్యులు రవి, అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని ఇంద్రియాలకు చెందిన మొగిలిపాక యశోద మంగళవారం గుండెపోటుతో మృతి చెందింది. మాజీ సర్పంచ్ బండి కృష్ణ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యం

• కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ శ్రీచరణ్

అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభిస్తున్న కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ శ్రీచరణ్

సంస్థాన్ నారాయణపురం, జూన్ 11 : ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా కస్తూరి ఫౌండేషన్ పని చేస్తుందని ఫౌండేషన్ చైర్మన్ శ్రీచరణ్ అన్నారు. మండలంలోని లచ్చమ్మగూడెంలో కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.4.80 లక్షలతో నిర్మించిన నూతన అంగన్‌వాడీ భవనాన్ని ఆయన పుట్టినరోజు సందర్భంగా మంగళవారం శ్రీచరణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2017లో కస్తూరి ఫౌండేషన్ ప్రారంభించామని, అప్పటి నుంచి కస్తూరి ఫౌండేషన్ తరఫున ప్రభుత్వ పాఠశాలలను బలోపేతమే చేయడమే కాకుండా విద్యార్థులకు నోటు పుస్తకాలు, షూ, స్టడీ మెటీరియల్ అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అలివేలు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శ్రీలత, టీచర్ నిరూప, సాగర్ల లింగయ్య, జెన్నాయికోడే జగన్, జక్కలి విక్రం, జక్కలి రాజు, ఫౌండేషన్ సభ్యులు దేవేందర్, మహేశ్, నవీన్ రెడ్డి, రామకృష్ణ, కార్తీక్ పాల్గొన్నారు.

తండ్రికి తలకొరివి పెట్టిన తనయ


తండ్రికి తలకొరివి పెడుతున్న కూతురు భాగ్య

రామన్నపేట, జూన్ 11: మండలంలోని బోగారం గ్రామానికి చెందిన కూనూరు సుదర్శన్ సోమవారం గుండెపోటుతో మృతి చెందాడు. మంగళవారం అంత్యక్రియలు జరుగగా ఆయనకు కుమారులు లేకపోవడంతో కూతురు భాగ్య తండ్రి చితికి తలకొరివి పెట్టింది. ఈ ఘటనను చూసి బంధువులు, గ్రామస్తులు కంటతడి పెట్టారు. సుదర్శన్ కుటుంబానికి మాజీ సర్పంచ్ అంతటి పద్మారమేశ్ రూ.10వేలు, కాంగ్రెస్ జిల్లా నాయకుడు కూనూరు సాయికుమార్ రూ.10వేలు, బీజేపీ గ్రామశాఖ ఆధ్వర్యంలో రూ.10వేలు, బీజేపీ జిల్లా నాయకుడు కన్నెకంటి వెంకటేశ్వరాచారి రూ.5వేలు, గోశిక వెంకటేశ్వర్లు రూ.5వేలు, ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు.

అర్హులందరికీ కల్యాణలక్ష్మి అందజేస్తాం

• భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

బీబీనగర్ : లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

బీబీనగర్, జూన్ 11 : అర్హులందరికీ కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాన్ని అందిస్తామని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో తాసీల్దార్ శ్రీధర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని 36మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రెండోసారి కల్యాణలక్ష్మి చెక్కులను అందజేయడం సంతోషంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్, జడ్పీటీసీ గోలి ప్రణీతాపింగళ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ గణేశ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యుడు అక్బర్, ఎంపీటీసీలు పంజాల రామాంజనేయులు గౌడ్, గోరుకంటి బాలచందర్, గోలి నరేందర్ రెడ్డి, టంటం భార్గవ్, వాణీవీరూనాయక్, మాజీ ఎంపీపీ టంటం లక్ష్మయ్య, మాజీ జడ్పీటీసీ బసవయ్య పాల్గొన్నారు.

భువనగిరి అర్బన్ : భువనగిరి పట్టణంలోని అర్బన్ కాలనీ, 10వ వార్డును ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా అర్బన్ కాలనీ రైల్వేగేట్ సమస్యను పరిష్కరించేందుకు రూ.24 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను, రూ.28.80 కోట్లతో చేపట్టిన వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు, పాత శ్మశాన వాటిక ప్రహరీ పనులను ప్రారంభించారు. మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు, కమిషనర్ రామాంజులరెడ్డి, మిషన్ భగీరథ డీఈఈ మనోహర్‌రెడ్డి, కౌన్సిలర్లు పోత్నక్ ప్రమోద్‌కుమార్, ఈరపాక నర్సింహ, నాయకులు రవికుమార్, సలావుద్దీన్, పిన్నింటి బలరాం పాల్గొన్నారు. అలాగే భువనగిరి పట్టణ పరిధిలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లల్లో మౌలికవసతులు కల్పించాలని లబ్ధిదారులు మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు.

నగదు బదిలీపై హామీ ఇవ్వాలని కలెక్టర్‌కు వినతి

కలెక్టర్ హనుమంత్ కె.జెండగేకు వినతిపత్రం అందజేస్తున్న జీఎంపీఎస్ నాయకులు

భువనగిరి కలెక్టరేట్, జూన్ 11 : గొర్రెల పథకం నగదు బదులీపై స్పష్టమైన హామీ ఇవ్వాలని జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక జడ్పీ కార్యాలయ ఆవరణలో కలెక్టర్ హనుమంతు కె.జెండగేకు వినతిపత్రం అందజేశారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకాన్ని యథావిధిగా కొనసాగిస్తామని మ్యానిఫెస్టోలో ప్రకటించి ఆరు నెలలు గడుస్తున్నా ఇంతవరకు లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేయకపోవడం, నగదు బదిలీపై స్పష్టమైన హామీ ఇవ్వకపోవడం సరికాదన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షుడు దయ్యాల నర్సింహ, నాయకులు ర్యాకల శ్రీనివాస్, బుడమ శ్రీశైలం, సత్యనారాయణ, జహంగీర్, మల్లేశ్, రాజలింగం, యాదగిరి పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

ఆత్మకూరు(ఎం) : ఎరువుల దుకాణంలో తనిఖీలు చేస్తున్న వ్యవసాయశాఖ అంతర్గత విత్తన టీమ్ సభ్యులు

ఆత్మకూరు(ఎం), జూన్11: మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాల్లో జిల్లా అంతర్గత విత్తన బృందం సభ్యులు మంగళవారం తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా విత్తనాలు, రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వం అనుమతి పొందిన విత్తనాలను మాత్రమే అమ్మాలని, కల్తీ విత్తనాలు అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యాదగిరిగుట్ట ఏడీఏ పద్మావతి, ఏఓలు దుర్గేశ్వరి, సుజాత, ఏఈఓ మనీషా, ఏఎస్‌ఐ జాఫర్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను జిల్లా ఇంటర్నల్ విత్తనాల స్క్వాడ్ బృందం మంగళవారం తనిఖీ చేసింది. యాదగిరిగుట్ట ఏడీఏ పద్మావతి, ఏఓలు అరుణ, దుర్గేశ్వరి పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి : సీడీపీఓ

మహిళా సాధకారిత గురించి వివరిస్తున్న భువనగిరి సీడీపీఓ మల్లు స్వరాజ్యం

బొమ్మలరామారం, జూన్ 11 : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని భువనగిరి సీడీపీఓ మల్లు స్వరాజ్యం అన్నారు. మండలంలోని తిరుమలగిరి అంగన్‌వాడీ కేంద్రంలో జిల్లా మహిళా సాధికారత కేంద్ర బృందం వారిచే మహిళలకు మహిళా సాధికారితపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా లింగ సమానత్వం, గృహహింస చట్టం-2012, బాల్య వివాహాలతో కలిగే నష్టాలు, ఆర్థికభివృద్ధి గురించి వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నాగమణి, జిల్లా సాధికారత బృందం జెండర్ స్పెషలిస్ట్‌లు భార్గవి, నిఖిత, మనీషా, అంగన్‌వాడీ టీచర్ ఉమ, మహిళలు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

• సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ

మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నర్సింహ

భూదాన్‌పోచంపల్లి, జూన్ 11 : ఈ నెల 15,16 తేదీల్లో భువనగిరిలో నిర్వహించనున్న సీపీఎం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ కోరారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల, పట్టణ కమిటీల సంయుక్త సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. శిక్షణ తరగతులకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య, పోతినేని సుదర్శన్, రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్, మిరియం వెంకటేశ్వర్లు హాజరుకానున్నట్లు తెలిపారు. సమావేశంలో మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, పట్టణ కార్యదర్శి కోడె బాలనర్సింహ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి, ప్రసాదం విష్ణు, మధు, సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డుపై నీరు.. చేపల గాలం వేసి నిరసన

వర్షపు నీటిలో గాలం వేసి నిరసన తెలుపుతున్న బీఆర్‌ఎస్ యువజన విభాగం నాయకుడు కిరణ్

భూదాన్‌పోచంపల్లి, జూన్ 11 : పట్టణ కేంద్రంలోని 13వ వార్డులో భక్తాంజనేయ స్వామి ఆలయం పక్కన సీసీ రోడ్డుపై వర్షపు నీరు నిలిచింది. వర్షం పడ్డ ప్రతిసారి ఈ రహదారి వెంట వెళ్లేందుకు వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దాంతో వర్షపు నీటిలో గాలం వేస్తూ బీఆర్‌ఎస్ యువజన విభాగం నాయకుడు చింతకింది కిరణ్ మంగళవారం నిరసన వ్యక్తం చేశాడు. ఈ రహదారిలో వర్షం నీటిని తొలగించేందుకు మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

నేడు మహాజన సభ సమావేశం

భువనగిరికలెక్టరేట్, జూన్ 11 : మండలంలోని చందుపట్లలో నేడు ఉదయం 10:30 గంటలకు పీఏసీఎస్ చందుపట్ల బ్యాంక్ వార్షిక మహాజన సభ సమావేశం నిర్వహిస్తున్నట్లు పీఏసీఎస్ చైర్మన్ మండడి లక్ష్మీనర్సింహారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహాజన సభ సమావేశానికి సంఘ సభ్యులు సకాలంలో హాజరై సలహాలు, సూచనలు అందించాలని పేర్కొన్నారు.

ఎంపీఓపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఫిర్యాదు

భువనగిరి కలెక్టరేట్, జూన్ 11 : అధికార దుర్వినియోగానికి పాల్పడిన సంస్థాన్‌నారాయణపురం ఎంపీఓ(డిప్యూటేషన్ చౌటుప్పల్) కె.నర్సింహారావుపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని మండల పంచాయతీ అధికారి సంస్థాన్‌నారాయణపురం పైళ్ల జనార్దన్‌రెడ్డి మంగళవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ సంస్థాన్ నారాయణపురం ఎంపీఓగా డిప్యూటేషన్‌పై మార్చి 20న విధుల్లో చేరి 81రోజులు పూర్తయినప్పటికీ గతంలో ఇక్కడ ఎంపీఓగా పనిచేసి, ప్రస్తుతం చౌటుప్పల్‌లో డిప్యూటేషన్‌పై పనిచేస్తూ తనకు చార్జి అప్పగించకుండా కాలయాపన చేస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. పై అధికారుల అండదండలతో చార్జి అప్పగించకుండా అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న నర్సింహారావుపై విచారణ జరిపి సంస్థాన్‌నారాయణపురం ఎంపీఓగా పూర్తి బాధ్యతలు అప్పగించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్‌ను కోరారు.

నేడు చౌటుప్పల్ పీఏసీఎస్ సర్వసభ సమావేశం

చౌటుప్పల్, జూన్ 11 : చౌటుప్పల్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సర్వసభ్య సమావేశాన్ని నేడు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంఘం సభ్యులు సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ముగిసిన హనుమంతరెడ్డి అంత్యక్రియలు

చౌటుప్పల్ రూరల్, జూన్ 11: మండలంలోని పంతంగిలో ఆదివారం ఆత్మహత్య చేసుకున్న చీరిక హనుమంతరెడ్డికి మంగళవారం కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. కొంత కాలంగా అన్నదమ్ములు, ఆడబిడ్డల మధ్య నెలకొన్న భూ సమస్య విషయమై మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకున్న హనుమంత్‌రెడ్డి అంత్యక్రియలను భూ సమస్య పరిష్కారమైతేనే నిర్వహిస్తామని భీష్మించడంతో గ్రామపెద్దల సమక్షంలో భూ సమస్య పరిష్కారమైంది. దాంతో మూడు రోజులుగా ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీలో ఉన్న మృతదేహానికి మంగళవారం అంత్యక్రియలు పూర్తి చేశారు.

సహకార సంఘం అధ్యక్షుడిపై దాడి

చౌటుప్పల్ రూరల్, జూన్ 11 : చౌటుప్పల్ చేనేత సహకార సంఘం అధ్యక్షుడు కందగట్ల భిక్షపతి తనపై స్థానిక పారిశ్రామిక సభ్యులు దాడి చేసినట్లు ఆరోపిస్తూ మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. తాను సొసైటీ కార్యాలయంలో విధి నిర్వహణలో ఉండగా కొంత మంది స్వార్థ ప్రయోజనాల కోసం తనపై వ్యక్తిగత కారణాలతో దాడికి పాల్పడ్డారని పేర్కొన్నారు. దాడి చేసిన వారిలో గోషిక స్వామి, గుర్రం నర్సింహ, గోషిక రవి, గోషిక పురుషోత్తం, గోషిక నర్సింహ, గోషిక భాస్కర్, గోషిక లక్ష్మయ్య, వనం ధనుంజయ్య ఉన్నట్లు తెలిపారు. వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

గుర్తు తెలియని మృతదేహం

భువనగిరి అర్బన్, జూన్ 11: గుర్తు తెలియని మృతదేహాన్ని పట్టణ పోలీసులు మంగళవారం గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాలు.. పట్టణంలోని భువనగిరి ఏరియా దవాఖాన ముందు చెట్టుకింద గుర్తు తెలియని సుమారు 60 ఏండ్ల వృద్ధుడు మృతి చెందగా, పట్టణ ప్రజల సమాచారం మేరకు మృతదేహాన్ని దవాఖానలోని పోస్టుమార్టం గదిలో భద్రపరిచారు. ఆచూకీ కోసం పట్టణ పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని సూచించారు. కేసు నమోదు చేసుకున్నట్లు పట్టణ ఎస్‌ఐ కృష్ణస్వామి తెలిపారు.

పద్మశ్రీ వేలుకు ఘన సన్మానం

పద్మశ్రీ డాక్టర్ వేలుకు జ్ఞాపికను అందజేస్తున్న స్థపతులు

యాదగిరిగుట్ట, జూన్ 11: పద్మశ్రీ అవార్డు గ్రహీత, వైటీడీఏ స్థపతి సలహాదారు డాక్టర్ ఆనందాచార్యుల వేలుకు ఘన సన్మానం లభించింది. మంగళవారం ఆయన కుటుంబ సభ్యులతో కలిసి యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ స్థపతి, వైటీడీఏ స్థపతులు ఆయనకు జ్ఞాపికను అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ స్థపతి మొగిలి, వైటీడీఏ డిప్యూటీ స్థపతి మోతీలాల్, స్థపతులు పాల్గొన్నారు.

శ్మశాన వాటిక కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

• డిప్యూటీ తాసీల్దార్‌కు సీపీఐ నాయకుల వినతి

డిప్యూటీ తాసీల్దార్ కల్పనకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

తుర్కపల్లి, జూన్11: మండలంలోని గోపాలపురంలో కబ్జాకు గురవుతున్న శ్మశానవాటిక స్థలాన్ని రక్షించాలని కోరుతూ మంగళవారం డిప్యూటీ తాసీల్దార్ కల్పనకు మండల సీపీఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. గ్రామంలోని సర్వే నంబర్ 227లో గల శ్మశానవాటిక స్థలాన్ని కొందరు ఆక్రమిస్తున్నారని ఆరోపించారు. వెంటనే ఆ స్థలాన్ని ఆక్రమణదారుల నుంచి కాపాడాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి సిలివేరు దుర్గయ్య, నాయకులు దాసరి స్వామి, కనకయ్య, రాజు, కరుణాకర్ పాల్గొన్నారు.

వంట కార్మికులకు పెండింగ్ బిల్లులు ఇవ్వాలి

• ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్

డిప్యూటీ తాసీల్దార్ కల్పనకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

భువనగిరి కలెక్టరేట్, జూన్ 11 : మధ్యాహ్న భోజన వంట కార్మికులకు పెండింగ్ మెస్ బిల్లులతో పాటు ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో నెలకు రూ.10 వేలు గౌరవ వేతనం ఇస్తామని చెప్పిన హామీని వెంటనే అమలు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి మాట్లాడారు. ప్రమాద బీమా పథకం అమలు చేసి వయసు పైబడిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు ఇవ్వాలని, కార్మికులను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయ ఏఓ జగన్, డీఈఓ కార్యాలయంలో వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్‌బాబు, మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాగుల వసంత, ప్రధాన కార్యదర్శి ముంతాజ్‌బేగం, నాయకులు సంధ్య, నిర్మల, లక్ష్మి, అనసూర్య, వాణి, ఆండాలు, కృష్ణవేణి, సుగుణ పాల్గొన్నారు.

రోడ్డు వెంట మురుగు.. పట్టింపు లేని అధికారులు

మోత్కూర్-భువనగిరి ప్రధాన రోడ్డు వెంట ప్రవహిస్తున్న మురుగు

ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని మోత్కూర్-భువనగిరి ప్రధాన రోడ్డుకు ఆనుకొని ఉన్న తిమ్మాపురం ఎక్స్‌రోడ్డు నుంచి పెట్రోల్‌బంక్ వరకు దుకాణదారులతోపాటు చుట్టుపక్కల ఆవాసాల నుంచి రెండేండ్లుగా మురుగు ప్రవహిస్తుంది. డ్రైనేజీ లేకపోవడంతో ప్రధాన రోడ్డు వెంట ప్రవహిస్తున్న మురుగుతో వచ్చే దుర్వాసనతో బాటసారులు, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి డ్రైనేజీ నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. -ఆత్మకూర్(ఎం), జూన్ 11

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

• తాసీల్దార్ లాల్‌బహదూర్, మండల నోడల్ అధికారి జ్యోతి

రామన్నపేట, జూన్ 11 : విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్య పొందాలని తాసీల్దార్ లాల్‌బహదూర్, మండల నోడల్ అధికారి గవ్వ జ్యోతి సూచించారు. మంగళవారం మండలవ్యాప్తంగా బడిబాట కార్యక్రమం నిర్వహించారు. గ్రామసభలు నిర్వహించి పాఠశాలల్లోని ప్రత్యేకతలను తల్లిదండ్రులకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు మదూరి జ్యోతి, బడుగు రమేశ్, ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల చైర్మన్లు పాల్గొన్నారు.

ట్యాంక్‌ను తొలగించిన వారిపై చర్యలు తీసుకోండి

• మోత్కూర్ మున్సిపల్ కమిషనర్‌కు వినతి

మోత్కూరు, జూన్ 11 : మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలోని 11వ వార్డు అన్నెపువాడలో మంచి నీటి బోరు, ట్యాంక్‌ను తొలగించిన వారిపై చర్యల తీసుకోవాలని కాలనీ వాసులు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు చర్యలు తీసుకోనున్నట్లు కమిషనర్ హామీ ఇచ్చారు. కార్యక్రమలో కాలనీవాసులు అన్నెపు నర్సింహ, యాకయ్య, సతీశ్, పద్మ, ఆండాలు, ఆగమ్మ, మంజుల, జయమ్మ, మంగ పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్‌పై దాడిని ఖండిస్తూ నిరసన

చౌటుప్పల్, జూన్ 11 : సంస్థాన్‌నారాయణపురం మండలం పుట్టపాకలో ఫొటోగ్రాఫర్ పులిమోని లింగస్వామిపై దాడికి నిరసనగా మంగళవారం చౌటుప్పల్‌లో మండల ఫొటో అండ్ వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు తొర్పునూరి సాయిలుగౌడ్, చంద్రశేఖర్, గణేశ్, రామచంద్రారెడ్డి, రాజు గౌడ్, రుషి, రాఘవేంద్రగౌడ్, ప్రవీణ్, కృష్ణ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు భోగ చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు దోర్నాల గణేశ్, ఉపాధ్యక్షులు సీత శ్రవణ్, విష్ణుమూర్తి, ప్రధాన కార్యదర్శి మక్తాల కృష్ణ, సభ్యులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట : ఫొటోగ్రాఫర్‌పై దాడిని ఖండిస్తూ మండల ఫొటో, వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. దుండగులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బత్తిని మహేశ్, కాందోజు రవికిరణ్‌చారి, నరేశ్, కుమారస్వామి, నర్సింహాచారి, సత్యం, శ్రీను, సంతోష్, శివ, రాజు, సాయి పాల్గొన్నారు.

మోత్కూరు : సానిక అంబేద్కర్ చౌరస్తాలో పట్టణ ఫొటో అండ్ వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో మండల ఫొటో అండ్ వీడియో గ్రాఫర్ల సంఘం అధ్యక్షుడు చీమల వీరస్వామి, గుండు శ్రీనివాస్, రాజయ్య, జనార్దన్, వేణు, విష్ణు, ప్రవీణ్‌కుమార్, రాజశేఖర్, మహేశ్, ప్రశాంత్, రాజశేఖర్, షకీర్, అనిల్, చారి పాల్గొన్నారు.

పాఠ్యపుస్తకాలు, యూనిఫాం పంపిణీ

బొమ్మలరామారం,జూన్11 : నేడు జరుగబోయే పాఠశాలల ప్రారంభోత్సవాన్ని పండుగలా నిర్వహించాలని మండల విద్యాధికారి కృష్ణ ఉపాధ్యాయులకు సూచించారు. మండల కేంద్రంలో మంగళవారం ఉపాధ్యాయులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫాం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులందరికీ నూతన పాఠ్య పుస్తకాలు, దుస్తులు అందించాలని సూచించారు. పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాల గురించి గ్రామస్తులకు వివరించాలన్నారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి రోజారాణి, జీహెచ్‌ఎం వెంకటలక్ష్మి, మిస్ కోఆర్డినేటర్ శిరీష, సీఆర్పీలు శ్రీహరి, విశ్వరూపం, జహంగీర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.